క్లుప్తంగా

బీమా నగదు అందజేత

నందిగామ టౌన్: పట్టణంలోని 8వవార్డుకు చెందిన మేకపోతుల అంజికి వైఎస్సార్ బీమా పథకం కింద ప్రభుత్వం మంజూరు చేసిన రూ.2.50లక్షలను ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కమార్ శుక్రవారం అందజేశారు. నాయకులు గుడివాడ సాంబశివరావు, చిరుమామిళ్ల చైతన్యకుమార్, బందారు వెంకట్రావ్, తానూరి రాము పాల్గొన్నారు.

ఏబీపీ అధికారి నియామకం

పెనుగంచిప్రోలు: మండల ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ (ఏబీపీ) ఆఫీసర్‌గా జి.మోహన్ సందీప్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె.సిద్దారెడ్డిని కలసి కలెక్టర్ జారీచేసిన ఉత్తర్వులను అందజేశారు.

ముగిసిన అవగాహన శిబిరం

మక్కపేట(వత్సవాయి) :పుట్టగొడుగుల పెంపకం లాభసాటిగా ఉంటుందని కేఎల్‌రావు కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్త ఎస్.కృష్ణంరాజు సూచించారు. కేవీకే వారి ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న పుట్టగొడుగుల పెంపకంపై అవగాహన శిబిరం శుక్రవారంతో ముగిసింది. శాస్త్రవేత్త ఆర్.ప్రభావతి నేతృత్వంలో కిశోర బాలికలు, మహిళలకు అవగాహన కల్పించారు. సర్పంచ్ గుడేటి శారమ్మ, ఐసీడీఎస్ అసిస్టెంట్ సీడీపీవో నాగమణి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పైపులైన్ పనులు ప్రారంభం

చౌటపల్లి(వీరులపాడు): ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు తెలిపారు. మండలంలోని చౌటపల్లిలో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.25లక్షలతో చేపడుతున్న పైప్‌లైన్ ఏర్పాటు పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఎంపీపీ కోటేరు లక్ష్మి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ షహనాజ్ బేగం, సర్పంచ్ పల్లెపోగు పుల్లయ్య, ఎంపీటీసీ సభ్యురాలు పల్లెపోగు మార్తమ్మ, పీఏసీఎస్ చైర్మన్ కోట రామారావు, రైతు కన్వీనర్ మట్టూరి సాయిబాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఖాతాదారుల సమావేశం

నందిగామ: రామిరెడ్డిపల్లిలో శుక్రవారం యూని యన్ బ్యాంక్ ఖాతాదారుల సమావేశం జరిగింది. బ్యాంక్ స్థాపించి 105ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బ్యాంక్ అధికారులు కేక్ కట్‌చేశారు. బ్యాంకు సేవలను వివరించారు

జగన్‌తోనే పేదలకు న్యాయం


పరిటాలలో లబ్ధిదారుల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ అరుణ్‌కుమార్


జగ్గయ్యపేటలో పేటలో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న సామినేని వెంకటకృష్ణప్రసాద్, నాయకులు


నందిగామలో లబ్ధిదారుల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు


శనగపాడులో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

కంచికచర్ల: అన్నివర్గాల ప్రజలకు మంచిచేసే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2024ఎన్నికల్లో కూడా గెలవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. సీఎం జగనన్నతోనే పేదలకు న్యాయం చేకూరుతుందన్నారు. మండలంలోని పరిటాల–2 సచివాలయం పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి నిర్వహించారు. ముందుగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరించారు. గ్రామ సచివాలయాన్ని సందర్శించి వైఎస్ జగన్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్ధిదారులతో కూడిన డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. సర్పంచి వై.ఆనందజ్యోత్స్న, ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, జడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, వైస్ ఎంపీపీ బండి మల్లికార్జునరావు, ఎంపీటీసీ సభ్యులు కర్ల రాధిక, హుస్సేన్‌బీ, చింతా రవీంద్రనాథ్, కె.పద్మావతి, మండలపార్టీ కన్వీనర్ నన్నపనేని నరసింహారావు, మార్త శ్రీనివాసరావు, కె.రామకృష్ణ, వై.విజయారావు, జాన్‌బాబు, ఏసుబాబు, వేముల జీవరాజు, శ్రీధర్, నాగరాజు, ఎంపీడీవో కె.శిల్ప, కార్యదర్శి మీర్జావలి పాల్గొన్నారు..

అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు..

పోచంపల్లి(జగ్గయ్యపేట):మండలంలోని పోచంపల్లిలో శుక్రవారం రాత్రి ' వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సామినేని వెంకట కృష్ణప్రసాద్ మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందాయని తెలిపారు. తొలుత సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిదారుల డిస్‌ప్లే బోర్డును అయన ఆవిష్కరించారు. సర్పంచ్ బూతుకూరి లక్ష్మీ నాగిరెడ్డి, సచివాలయ కన్వీనర్ సయ్యద్ షాబుద్దిన్, మండల యూత్ కన్వీనర్ బజారు సాయి, మండల కన్వీనర్ మండవ శ్రీనివాస్ గౌడ్, సొసైటీ చైర్మన్ పరమేశ్వరరావు, ఎం.శ్రీనివాసరెడ్డి, శివారెడ్డి, పెద్ద రామిరెడ్డి, బసివిరెడ్డి, అప్పిరెడ్డి పాల్గొన్నారు.

శనగపాడుకు రూ.32.49కోట్ల లబ్ధి..

శనగపాడు(పెనుగంచిప్రోలు):అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి కొనియాడారు. మండలంలోని శనగపాడులో శుక్రవారం ' వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. శనగపాడు సచివాలయ పరిధిలో నాలుగున్నరేళ్ల జగనన్నపాలనలో ప్రజలకు రూ.32.49కోట్ల లబ్ధిచేకూరిందని వివరించారు. శనగపాడు, వెంగనాయకునిపాలెం సర్పంచ్‌లు కీసర సైదులు, బి.నరసింహారావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, కీసర లోకేశ్వరరావు, పి.నాగేశ్వరరావు, కన్నమాల శామ్యూల్, బలవంత రాజారత్నం, కీసర బాబూరావు, గోపాలరావు, ఆరుద్ర నరసింహారావు, క్రీస్తుబాబు, బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భీమవరం గ్రామస్తులకు రూ.25కోట్ల లబ్ధి..

భీమవరం(వత్సవాయి): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా భీమవరం గ్రామస్తులకు రూ.25 కోట్ల మేర లబ్ధి చేకూరిందని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకులు నూతలపాటి హనుమయ్య, యువజన నాయకుడు సామినేని వెంకటకృష్ణప్రసాద్ తెలిపారు. గ్రామంలో శుక్రవారం రాత్రి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు గుత్తా శంకరరావు, కేడీసీసీ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకటరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ లేళ్ల నాగేంద్రరెడ్డి, సర్పంచ్ భీమాల సుజాత, ఎంపీటీసీ సభ్యురాలు చెన్నమ్మ, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగిపోగు శిరీష, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గంగిపోగు రమేష్ పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో..

జగ్గయ్యపేట అర్బన్: రాష్ట్రంలో ప్రతి పేదవాని మోములో చిరునవ్వు ఇలానే కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరలా సీఎం కావాల్సి ఉందని జగ్గయ్యపేట నియోజకవర్గ పరిశీలకులు నూతలపాటి హనుమయ్య పేర్కొన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని స్థానిక 4వ సచివాలయం పరిధిలో ధనంబోడు, విద్యానగర్‌లో శుక్రవారం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ యువజన నాయకుడు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. హనుమయ్య మాట్లాడుతూ నాలుగో సచివాలయం పరిధిలో ఈ నాలుగేళ్లలో ప్రజలకు రూ.15కోట్ల మేర లబ్ది చేకూరిందని వివరించారు. కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్ర, బద్దూనాయక్, గోగుల వెంకయ్య, కోఆప్షన్ సభ్యుడు ఖాదర్‌బాబు, నాయకులు మారిశెట్టి కోటేశ్వరరావు, మల్లెంపూడి శివ, మల్లెంపూడి సుజాత, మారిశెట్టి లలిత, బసవయ్య, పుట్ట శ్రీను, వేల్పుల శ్రీను, సుంకర కేశవ,కాటంరాజు, పూర్ణయ్య, శ్రీకాంత్, ఆసిఫ్ పాల్గొన్నారు.

నందిగామలో..

నందిగామ టౌన్: నందిగామ పట్టణంలోని 11, 12వవార్డులు, మండల పరిధిలోని ఐతవరం, చందర్లపాడు మండలంలోని ముప్పాళ్ళ–2 సచివాలయాల పరిధిలో శుక్రవారం రాత్రి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా సచివాలయాల వద్ద ఏర్పాటు చేసిన లబ్ధిదారుల వివరాల డిస్‌ప్లే బోర్డులను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు ఆవిష్కరించారు. ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్‌లు పాకాలపాటి కిరణ్, ఓర్సు లక్ష్మి, వార్డు కన్వీనర్‌లు షేక్ రసూల్, కోమటి రవికుమార్, సతీష్‌రెడ్డి, నల్లమల్లి మురళి, ఓర్సు జ్వాలా, బండారు వెంకట్రావ్, షేక్ కరిముల్లా, ఐతవరం సర్పంచ్ నాయుడు ఉదయలక్ష్మి, వైస్ ఎంపీపీ అన్నం పిచ్చయ్య, ఎం.రామారావు, బుగ్గినేని సురేష్, నల్లాని సాయి, బండారుపల్లి కపిల్ పాల్గొన్నారు

బోడవాడలో..

బోడవాడ(వీరులపాడు): మండలంలోని బోడవాడలో శుక్రవారం రాత్రి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. గ్రామసచివాలయం వద్ద ఏర్పాటు చేసిన లబ్ధిదారుల డిస్‌ప్లేబోర్డును, గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ ఆవిష్కరించారు. ఎంపీపీ కోటేరు లక్ష్మి, పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, కోటేరు ముత్తారెడ్డి,షహనాజ్ బేగం, ఏఎంసీ మాజీ చైర్మన్ బొమ్మిశెట్టి భాస్కరరావు, నువ్వుల విశ్వనాథం, సర్పంచ్ శీలం సంధ్య, ఎంపీటీసీ సభ్యురాలు యాదాల సుజాత, శీలం భాస్కర్‌రెడ్డి, నన్నెబోయిన తిరుమలరావు, యాదాల దాసు, కొనకాల సాయికుమార్, కర్ల రాజు, ఎంపీడీవో అరుంధతీదేవి పాల్గొన్నారు.

పండుగలా వ్యవసాయం : ఉదయభాను

పెనుగంచిప్రోలు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో వ్యవసాయం పండుగలా సాగుతోందని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని 34 మంది రైతులకు వైఎస్సార్ జలకళ పథకం కింద మంజూరైన బోరు మోటార్లను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, కనకపూడి భాస్కరరావు, వేల్పుల రవికుమార్, బత్తుల రామరావు, చేని కుమారి, కొమ్మినేని రవిశంకర్, తహశీల్దార్ కె.లక్ష్మీకల్యాణి, ఎంపీడీవో కె.సిద్దారెడ్డి, ఉపాధి హామీ పథకం ఏపీడీ మణికుమార్, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు బరిగెల వెంకట్రామయ్య పాల్గొన్నారు.


మోటార్లు అందజేస్తున్న విప్ ఉదయభాను

గర్భిణులకు సీమంతం...

చిల్లకల్లు(జగ్గయ్యపేట): గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని ఎమ్మెల్యే ఉదయభాను సూచించారు. విక్కి ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన గర్భిణులకు సామూహిక శ్రీమంత కార్యక్రమంలో ఆయన పాల్గొని వారికి ఆశీస్సులు అందజేశారు.

'జగనన్నకు చెబుదాం'తో సత్వర పరిష్కారం

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని కొనియాడారు. జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేస్తూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరిస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడుతూ నందిగామ మండలంలోని కంచలలో ప్రస్తుతం ఇళ్ల స్థలాలకు పొలాలు ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని భూసేకరణ చేసి నిరుపేదలకు ఇళ్ల స్థలాలు అందించాలని అధికారులను కోరారు. వ్యవసాయాభివృద్ధి సంస్థ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, ఆర్డీవో సాయిబాబు, తహశీల్దార్ నరసింహారావు, మున్సిపల్ కమీషనర్ జయరాం పాల్గొన్నారు.


ప్రజలతో కలసి జేసీకి అర్జీ అందజేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్

'జగనన్నకు చెబుదాం'కు 35 అర్జీలు

నందిగామ: జగనన్నకు చెబుదాం' కార్యక్రమానికి మొత్తం 35 అర్జీలు అందినట్లు ఆర్డీవో పి.సాయిబాబు తెలిపారు. రెవెన్యూశాఖకు సంబంధించి 16, మున్సిపల్‌శాఖకు 11, ఆర్అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, సాంఘిక సంక్షేమశాఖలకు సంబంధించి ఒక్కొక్క అర్జీ, ఇతర సమస్యలకు సంబంధించి నాలుగు అర్జీలు అందినట్లు ఆర్డీవో వివరించారు.

సంక్షిప్త వార్తలు

ఘనంగా సీతారాముల కల్యాణం

నందిగామ: సీతారామాంజనేయ స్వామివారి ఆలయంలో శుక్రవారం రాత్రి స్వామివారి కల్యాణ మహోత్సవం కన్నులపండువగా సాగింది. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు

పెనుగంచిప్రోలు: అనిగండ్లపాడు, కొణకంచి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలల్లో ఆయుర్వేద పితామహుడు ధన్వంతరి జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వైద్యులు వై.రత్నప్రియదర్శిని, కె.వాణి విద్యార్థులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.

బాణసంచా దుకాణాల తనిఖీ



జగ్గయ్యపేట అర్బన్: స్థానిక జెడ్పీ హైస్కూల్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలను డీసీపీ అజిత శుక్రవారం రాత్రి తనిఖీ చేశారు. నిబంధనలు పాటించాలని దుకాణాల యజమానులకు సూచించారు. ఆమె వెంట సీఐ జానకీరామ్, ఎస్ఐ రామారావు ఉన్నారు.